ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత ఆదివారం గరిష్ఠం : 35.0 కనిష్ఠం : 24.0

ANDHRAJYOTHY

5

శ్రీ సత్యసాయి

జిల్లా వార్తలు

సోమవారం 12 మే 2025



మురళీనాయక్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేస్తున్న మంత్రి సవిత

మరపురికి... అగ్నివీరుడు



మురళీనాయక్‌కు నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, అనగాని సత్యప్రసాద్ తదితరులు



రోదిస్తున్న మురళీనాయక్ తల్లి జ్యోతీబాయి

- అధికార లాంఛనాలతో అంతిమ వీడ్కోలు
- జనవాహిని కన్నీటితో తడిసిన కల్లి తండా
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులు
- మురళీ నాయక్ తల్లిదండ్రులకు ఓదార్పు
- పాడె మోసి.. మట్టి ఇచ్చిన మంత్రి లోకేశ్
- మంత్రులు అనిత, అనగాని, సవిత, సత్యకుమార్ నివాళి
- అంతిమయాత్రలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రముఖులు

అతని కోసం
అశేష జనవాహిని
తండాకు పోటెత్తింది
కన్నీటి ధారలతో ఆ నేల
తడిసి ముద్దయిపోయింది..!



అగ్నివీరా జయహో
అమర వీరుడా జయహో
నినాదాలు తాకి.. ఆకాశం
ఉలిక్కి పడింది.. ఉద్వేగానికి లోనైంది..



మువ్వన్నెల జెండాను చుట్టుకుని..
సహ వీరుల భుజాలపై..
ఊరి జనం మధ్య ఊరేగింపు..
అగ్నివీరుడి అంతిమ యాత్ర..!



పూల వర్షాలు
పుష్ప గుచ్ఛాలు..
గాలిలో కాల్పులు..
గౌరవ వందనాలు..
ఇది కదా సౌభాగ్యం..!

"అమ్మానాన్నలారా.. ఆత్మ బంధువులారా..
ఏడవకండి.. ఏడవకండి.. ఊరడిల్లండి..!
రుణం తీరిపోయింది.. నేనెళ్లి పోతున్నా..!"

అమరపురికి ఏగిపోయె..
అగ్నివీరుడు నేల వీడి..!

వృథా కాదు నీ మరణం
సువర్ణ కీర్తి త్రివర్ణ పతాకం



రోదిస్తున్న మురళీనాయక్ సోదరి ప్రీతి





వివరాలు 6లో...



రోదిస్తున్న మురళీనాయక్ తండ్రి శ్రీరామనాయక్



మురళీనాయక్ అమర్ రహే.. అంటూ వృద్ధుల నినాదాలు

అశ్వవాహనంపై ఊరేగిన చెన్నకేశవుడు



అశ్వవాహనంపై ఆశీనులైన చెన్నకేశవుడు

ధర్మవరం, మే 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు ఆదివారం సాయంత్రం 6 గంటలకు అశ్వవాహనంపై ఊరేగాడు. ఈ సందర్భంగా భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం వారం ఉదయం 6 గంటలకు పుష్పమండపంపై, 10 గంటలకు వసంతోత్సవం, సాయంత్రం 6 గంటలకు హంస వాహనంపై చెన్నకేశవుడు ఊరేగుతున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఊరేగింపులో అన్నమయ్యసేవా మండలి అధ్యక్షుడు పొరాళ్ల పుల్లయ్య శిష్యులు సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ అడహక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్, ఈడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహ జయంతి



ఊరేగింపులో నరసింహస్వామి

కదిరి, మే 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం నృసింహ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైశాఖ మాసం చతుర్దశి, స్వాతి నక్షత్రం కావడంతో స్వామి జయంతిని నిర్వహించారు. ఆదివారం, వేసవి సెలవులు కావడంతో ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. జయంతి సందర్భంగా స్వామివారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి తిరుమాడ వీధుల్లో శేషవాహనంపై భక్తులకు దర్శనమించారు. స్వామి దర్శనానికి జిల్లా భక్తులతోపాటు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఉచిత అన్నదానం నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షణ చేపట్టారు.

అయ్యో.. దేవుడా..

ముగ్గురు అన్నదమ్ములను బలిగొన్న రోడ్డు ప్రమాదం



జయచంద్ర (ఫైల్)



నాగేంద్ర (ఫైల్)



చలపతి (ఫైల్)

అందరూ రిటైర్డ్ ఉద్యోగులే..

నల్లచెరువు/కదిరి, మే11(ఆంధ్రజ్యోతి): ముగ్గురు అన్నదమ్ములు. వేర్వేరు ఉద్యోగాలు చేసి, రిటైరయ్యారు. శేష జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నారు. బంధువు, వరుసకు తమ్ముడు మరణించడంతో కడచూపు చూసేందుకు వెళ్లారు. అంత్యక్రియలు ముగించుకుని, తిరుగు ప్రయాణమయ్యారు. రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు ముగ్గురు అన్నదమ్ములను కబళించింది. నల్లచెరువు మండలం పెద్దయల్లంపల్లి వద్ద ముంబై-చెన్నై రహదారి పక్కన ఆపివున్న వ్యాన్‌ను కారు వెనుక నుంచి ఢీకొన్న ప్రమాదంలో అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన అన్నదమ్ములు నాగేంద్ర (63), చలపతి (75), జయచంద్ర (70) దుర్మరణం చెందారు. వారి బంధువు, నెల్లూరు నగరానికి చెందిన వేణుగోపాల్ తీవ్రంగా గాయపడ్డారు. నాగేంద్ర రిటైర్డ్ అధ్యాపకుడు, చలపతి రిటైర్డ్ ఏఎస్ఐ, జయచంద్ర రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముగ్గురు అన్నదమ్ములతోపాటు వారి బంధువు, నెల్లూరు నగరానికి చెందిన వేణుగోపాల్ కలిసి కారులో మదనపల్లి నుంచి అనంతపురం వెళ్లారు. అక్కడ చిన్నాన్న కుమారుడి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు. ఆదివారం తెల్లవారుజామున నల్లచెరువు మండలం పెద్దయల్లంపల్లి వద్ద వ్యాన్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో దెబ్బతిన్న వ్యాన్‌ను రోడ్డు పక్కన ఆపేశారు. అన్నదమ్ములు వెళ్తున్న కారు పెద్దయల్లంపల్లి సమీపంలోని మలుపు వద్ద అదుపుతప్పి ప్రమాదంలో దెబ్బతిని రోడ్డు పక్కన ఆపివున్న వ్యాన్‌ను వెనుక వైపున ఢీకొట్టింది. అనంతరం పొలంలోకి దూసుకెళ్లింది. వ్యాన్‌ను బలంగా ఢీకొట్టడంతో అన్నదమ్ములు జయచంద్ర, నాగేంద్ర, చలపతి దుర్మరణం చెందారు. వేణుగోపాల్ తీవ్రంగా గాయపడడంతో 108 వాహనంలో కదిరి ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం తీసుకెళ్లారు. ప్రమాద స్థలాన్ని సీఐ నాగేంద్ర, ఎస్ఐ మునీర్ అహమ్మద్ పరిశీలించారు. మృతదేహాలను కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా, జయచంద్రకు భార్య, కుమారుడు, కుమార్తె, నాగేంద్రకు భార్య, కుమారుడు, కుమార్తె, చలపతికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.



రోడ్డుపై ఆగి ఉన్న వ్యాన్

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

ముగ్గురికి గాయాలు



ఎర్రమ్మ (ఫైల్)

నల్లమాడ(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లమాడ, ఎద్దులవాండ్లపల్లి తండా మధ్య గుర్రపు కొట్టాల సమీపాన బైక్‌ను ఢీకొని ఆటో బోల్తాపడిన ప్రమాదంలో వృద్ధురాలు ఎర్రమ్మ (60) మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. నల్లమాడకు చెందిన వెంకటయ్య భార్య ఎర్రమ్మ, కొండకమర్ల నుంచి నల్లమాడకు ఆటోలో బయల్దేరింది. గుర్రపు కొట్టాల సమీపాన ఎదురుగా వచ్చిన బైక్‌ను ఢీకొని ఆటో బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న ఎర్రమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వెంకటయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రకటనలకే పరిమితమా..?

- విద్యాహక్కుచట్టం-2009 అమలయ్యేనా..?
- ప్రైవేట్ పాఠశాలల్లో అందని ఉచిత విద్య
- తూట్లు పొడిచిన కొన్ని విద్యాసంస్థలు
- ఈ నెల 19 వరకు దరఖాస్తు గడువు

హిందూపురం, మే 11(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టం-2009 సక్రమంగా అమలు జరిగేనా అని పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని చట్టం చెబుతోంది. కానీ అదెక్కడా అమలు కావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ విద్యార్థులనే పేదలుగా చూపి ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు మభ్యపెడుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఈ చట్టం ప్రకారం 1నుంచి 8వ తరగతి వరకు ఉచితంగా ప్రవేశాలు పొందవచ్చు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐపీ సిలబస్, రాష్ట్ర సిలబస్ ఉన్న పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తారు. జిల్లాలో చాలా వరకు సీబీఎస్ఈ పాఠశాలలు ప్రవేశాలకు దూరంగా ఉన్నట్లు కనబడుతుంది. గత వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇందుకు విముఖత చూపుతున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

వైసీపీ హయాంలో నిర్వీర్యం

వైసీపీ పాలనలో విద్యాహక్కుచట్టం నిర్వీర్యమైంది. వాస్తవానికి పట్టణ ప్రాంతాల్లో ఉచిత అడ్మిషన్లకు సంబంధించి రూ.8వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.6500, గిరిజన ప్రాంతాల్లో రూ.5,100 ఫీజును ప్రభుత్వమే నేరుగా ప్రైవేట్ విద్యాసంస్థలకు చెల్లించాల్సి ఉంది. కానీ గత ప్రభుత్వం అమ్మఒడి పేరుచెప్పి తల్లిదండ్రుల నుంచి ఫీజు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు సూచించి, నిధులు విడుదల చేయలేదు. దీనివల్ల విద్యాహక్కు చట్టం సరిగా అమలు కాలేదు. కొన్నిచోట్ల బలవంతంగా ఫీజు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ లోపాలను సరిచేస్తేకాని ఉచిత అడ్మిషన్లకు తల్లిదండ్రులు ఆసక్తి చూపే అవకాశం లేదు.

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 25శాతం అడ్మిషన్లు పేద విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే కొన్నిచోట్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 19వరకు దరఖాస్తుకు అవకాశం ఉంది. ప్రతి పాఠశాలలో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు ఇవ్వాలి. గడిచిన మూడేళ్లలో ఐదుశాతం కూడా ఇచ్చినట్లు కనబడలేదు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేస్తే జిల్లాలో కనీసం 5 వేల సీట్లు ఉచితంగా భర్తీ చేయాల్సి ఉంటుందని అంచనా.

పేదలకు మాత్రమే

పేద విద్యార్థుల కోసమే ప్రభుత్వం విద్యాహక్కు చట్టం అమలు చేస్తోంది. ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి. దీనిపై న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఉచితంగా అడ్మిషన్లు ఇచ్చి తరువాత ఫీజు వసూలు చేయడం చట్టవిరుద్ధం. అలా చేసే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 2నుంచి 19వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను కమిషనరేట్‌లో లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. **- ఎంఈఓ గంగప్ప, హిందూపురం**


జవాన్ అంతిమయాత్ర

అమరపురికి అగ్ని వీరుడు

అధికార లాంఛనాలతో అంతిమ వీడ్కోలు

- జనవాహిని కన్నీటితో తడిసిన కళ్లి తండా
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులు
- మురళీ నాయక్ తల్లిదండ్రులకు ఓదార్పు
- పాడె మోసి.. మట్టి ఇచ్చిన మంత్రి లోకేశ్
- మంత్రులు అనగాని, సవిత, సత్యకుమార్ నివాళి
- అంతిమయాత్రలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రముఖులు

హిందూపురం, మే 11(ఆంధ్రజ్యోతి): కళ్లి తండా కన్నీటి సంద్రమైంది. వీర జవాను నడిచిన నేల.. అతని అంతిమయాత్ర వేళ తీవ్ర భావోద్వేగానికి లోనైంది. ఆపరేషన్ సిందూర్‌లో అమరుడైన మురళీ నాయక్ అంత్యక్రియలు గోరంట్ల మండలంలోని స్వగ్రామం కళ్లి తండాలో అధికార లాంఛనాలతో ఆదివారం ఘనంగా జరిగాయి. ఏపీ, కర్ణాటక సహా పలు ప్రాంతాల నుంచి వేలాది మంది జనం అంతిమ యాత్రలో పాల్గొని, తీవ్ర భావోద్వేగాల నడుమ అగ్ని వీరుడిని అమరపురికి సాగనంపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి అనిత, మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, ఎంపీ, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, మాజీ సైనికులు ఘన నివాళులు అర్పించారు. తమ కుమారుడి మరణాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామనాయక్ గుండెలవిసేలా రోధించారు. జాతీయ జెండాను కప్పుకుని శాశ్వత నిద్రలోకి వెళ్లిన తమ గారాలపట్టిని ఆఖరిసారిగా హత్తుకుని 'లేవరా మురళీ.. నీకోసం ఎంతమంది వచ్చారో చూడు.. పవన్ కల్యాణ్ సార్ వచ్చాడు.. లేచి సెల్యూట్ చేయరా..' అని పిలుస్తూ బోరున విలపించారు. పవన్ కల్యాణ్ అంటే మురళీ నాయక్‌కు చాలా ఇష్టమని, ఆర్మీకి వెళ్లకముందు జనసేన జెండా పట్టుకుని స్నేహితులతో కలిసి సందడి చేసేవాడని తండావాసులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అప్పటి ఫొటోలను పవన్ కల్యాణ్‌కు చూపించి బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

దేశ సేవలో నేలకొరిగి..

జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లో ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి పాక్ సైనికులతో జరిగిన ఎదురు కాల్పుల్లో వీరోచితంగా పోరాడిన మురళీ నాయక్, దేశ మాత సేవలో వీరమరణం పొందారు. ఆయన పార్థివ దేహాన్ని శనివారం రాత్రి స్వగ్రామానికి తీసుకొచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి తండా వరకూ వందలాది మంది జనం వెంట నడిచారు. కడపటి వీడ్కోలు పలికేందుకు ఆదివారం ఉదయం నుంచి వేలాది మంది తండాకు తరలివచ్చారు. వేకువ జామునుంచే జవానుకు నివాళులు అర్పించేందుకు క్యూ లైన్‌లో నిలబడ్డారు. జై జవాన్, జై భారత్, మురళీ నాయక్ అమర్ రహే అనే నినాదాలు మిన్నంటాయి. తమ ఊరి బిడ్డకోసం వచ్చిన జనాన్ని చూసేందుకు తండావాసులు మిద్దెలు ఎక్కారు. ఉదయం 8 గంటలకే మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి సత్యప్రసాద్ తదితరులు తండాకు చేరుకున్నారు. మురళీనాయక్‌కు నివాళులు అర్పించి, తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ క్రమంలో వారు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పవన్ కల్యాణ్ గంటపాటు తండాలో గడిపి వెళ్లిపోయారు. నారా లోకేశ్ సహా ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు అంతిమయాత్రలో పాల్గొని, మధ్యాహ్నం అంత్యక్రియలు ముగిసేవరకు అక్కడే ఉన్నారు.

అధికార లాంఛనాలతో..

వీర జవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్ర ఉదయం 11 గంటల తరువాత మొదలైంది. ఇంటి వద్ద నుంచి పార్థివ దేహాన్ని సైనిక వాహనంలో తీసుకుని వారి వ్యవసాయ క్షేత్రానికి బయలుదేరారు. అంతిమయాత్రలో సుమారు 200 మీటర్ల దూరం సైనికులతో కలిసి నారా లోకేశ్ జవాను పాడెను మోశారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో సైనికులు గౌరవ వందనం సమర్పించారు. గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించి, గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. అనంతరం పార్థివ దేహాన్ని పేటిక నుంచి బయటకు తీసి తల్లిదండ్రులకు అప్పగించారు. వారు గిరిజన సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలను నిర్వహించారు. మంత్రి నారా లోకేశ్ మట్టి ఇచ్చారు. కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న సహా పలువురు అధికారులు జవానుకు పుష్పాంజలి ఘటించారు.

ప్రముఖుల నివాళి

పుట్టపర్తి/రూరల్: వీర జవాను మురళీ నాయక్‌కు ఎంపీ బీకే పార్థసారథి, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూర, ఎంఎస్ రాజు, దగ్గుబాటి ప్రసాద్, సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, కొల్లకుంట అంజినప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, ఉష శ్రీచరణ్, చాంద్‌బాషా, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్ తదితరులు నివాళులు అర్పించారు. వీర జవాను కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. కాలవ శ్రీనివాసులు రూ.50 వేలు అందజేశారు.

యువతకు స్ఫూర్తి: కుంటిమద్ది లక్ష్మీనారాయణ

పెనుకొండ టౌన్: అగ్నివీర్ మురళీ నాయక్ యువతకు స్ఫూర్తి అని రిటైర్డ్ ఐఏఎస్ కుంటిమద్ది లక్ష్మీనారాయణ అన్నారు. కళ్లి తండాకు వచ్చి వీరజవాన్‌కు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. అంతిమయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడం మన దేశ భక్తికి నిదర్శనమని అన్నారు. కళ్లి తండా పేరును మురళీ నాయక్ తండాగా మార్చాలని నిర్ణయించడం హర్షణీయమని అన్నారు. టీడీపీ నాయకుడు వెంకటేశ్వర రావు ఆయన వెంట వచ్చి నివాళులు అర్పించారు.

ఆత్మబంధువు.. మంత్రి సవిత

అనంతపురం, మే 11(ఆంధ్రజ్యోతి): వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి మంత్రి సవిత అండగా నిలిచారు. తొలి రోజు నుంచి వెన్నంటి ఉన్నారు. విషయం తెలియగానే కళ్లితండాకు వెళ్లి మాతృమూర్తిలా ఆ కుటుంబానికి తోడుగా నిలబడ్డారు. కష్టకాలంలో కన్నీటిని తుడిచారు. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకుని, పుట్టెడు దుఃఖంలో ఉన్న వీరజవాన్ తల్లిదండ్రులను అక్కున చేర్చుకుని ఓదార్చారు. తక్షణ ఆర్థిక సాయంగా రూ.5 లక్షలు అందజేశారు. మరుసటి రోజు మురళీనాయక్ పార్థివ దేహం బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకోగానే అక్కడికి వెళ్లి నివాళులు అర్పించారు. వెంట ఉండి స్వగ్రామానికి తీసుకొచ్చారు. నిద్రాహారాలు మాని అన్ని కార్యక్రమాలను దగ్గరుండి చూసుకున్నారు. మంత్రి హోదాను పక్కన పెట్టి, ఆ కుటుంబానికి ఆత్మ బంధువు అయ్యారు. అంత్యక్రియలు నిర్వహించే వ్యవసాయ క్షేత్రానికి మురళీ నాయక్ తల్లి జ్యోతిబాయిని వెంటుండి తీసుకువెళ్లారు. అంత్యక్రియలు పూర్తయ్యాక మురళీ నాయక్ తల్లిదండ్రులను వారి ఇంటికి తీసుకువెళ్లి దగ్గరుండి భోజనం తినిపించారు. 'ధైర్యంగా ఉండండి. ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటాను' అని భరోసా ఇచ్చారు. మూడు రోజులపాటు వీరజవాన్ కుటుంబానికి అండగా నిలిచి, మానవతను చాటుకున్నారని తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.


వీరజవాన్ తల్లికి అన్నం తినిపిస్తున్న మంత్రి సవిత


జవాన్ అంతిమయాత్రలో జాతీయ జెండాలతో పాల్గొన్న జనం

అమరజవాన్ చివరిచూపు కోసం తరలి వచ్చిన జనం




జవాన్‌కు సెల్యూట్ చేస్తున్న మంత్రులు అనిత, సవిత, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర


నివాళి అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్


అంజలి ఘటిస్తున్న కుంటిమద్ది లక్ష్మీనారాయణ


పూలమాల వేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు, చిత్రంలో గుంటూరు మేయర్ రవీంద్ర


టీడీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్


టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, నెట్టెం వెంకటేశ్, రాయల్ మురళి


ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, శ్రీధర్ చౌదరి, రామలింగారెడ్డి


వీరజవాన్ పార్థివదేహంపై జాతీయ జెండాను కప్పుతున్న ఎమ్మెల్యే రాజు, పరిటాల శ్రీరామ్


అంజలి ఘటిస్తున్న హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి


శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్


ఎస్పీ రత్న


సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప


జవాన్ తండ్రిని ఓదారుస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్


నివాళి అర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ


తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి


మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ నివాళి


జవాన్ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచుతున్న ఎమ్మెల్యే సింధూర, పల్లె రఘునాథరెడ్డి


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, మాజీ మంత్రి పల్లె, గుండుమల, ఎంపీ బీకే


గాల్లోకి కాల్పులు..


జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మొహిద్దీన్


జవాన్ అంతిమయాత్రలో పాల్గొన్న జనం

న్యూస్ బాక్స్



రక్షణ గోడలు లేని వంతెన

వంతెనకు రక్షణ గోడలు ఏర్పాటు చేయండి

ధర్మవరంరూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోటుమర్ల వద్ద ఉన్న వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడం తో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహదారులు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ప్రాణనష్టం జరిగే అవకాశముంది. ఈ వంతెన ధర్మవరం నుంచి పుట్టపర్తికి వెళ్లే ప్రధాన రహదారిలో ఉండటంతో నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రాత్రివేళల్లో వాహనదారులు మరీ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి ఈ వంతెనకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

పీఆర్సీ ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ధర్మవరం, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను నియమించి..వెంటనే పీఆర్సీ ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు చాలా ఆలస్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, నాయకులు లక్ష్మయ్య, అమర్‌నారాయణరెడ్డి, బిల్లే రామాంజినేయులు, సకలచంద్రశేఖర్, పెద్దకోట్ల సురేశ్, కృష్ణతేజ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి



నివాళులర్పిస్తున్న పల్లె, ఇన్‌సెట్‌లో అబ్దుల్‌సాబ్ (ఫైల్)

నల్లమాడ, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌటకుంటపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఎస్ అబ్దుల్‌సాబ్ (75) అనారోగ్యంతో ఆదివారం మరణించాడు. అతను మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ.. పలు ఆసుపత్రుల్లో చికిత్స పొంది సొంతింటికి వచ్చారు. ఉన్నఫలంగా ఆదివారం మరణించాడు. మృతదేహానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఉన్నారు. కాగా, అబ్దుల్‌సాబ్‌కు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

లింగప్పగారిపల్లిలో కార్యకర్త..



భాస్కర్‌నాయుడు (ఫైల్)

బుక్కపట్నం, మే11(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగప్పగారిపల్లికు చెందిన టీడీపీ కార్యకర్త పేట భాస్కర్‌నాయుడు (36) ఆదివారం తెల్లవారు జామున మరణించాడు. పగలంతా పనిచేసి, ఇంటిముందు పశువుల పాకలో నిద్రిస్తుండగా ఒక్కసారిగా రక్తపు వాంతులతో కిందపడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి అతన్ని ఆసుపత్రికి తరలించేలోపే మరణించాడు. భాస్కర్‌నాయుడికి భార్య సుశీలమ్మ, ఇద్దరు కుమారులున్నారు. భాస్కర్‌నాయుడి మృతికి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

● పలువురికి పరామర్శ

ఓబుళదేవరచెరువు : మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. తంగేడుకుంట ఎస్సీ కాలనీలో ఇటీవల రామప్ప అనారోగ్యంతో మరణించగా.. ఆయన కుటుంబాన్ని పల్లె పరామర్శించారు. ప్రమాదంలో గాయపడ్డ మాజీ సర్పంచ్ చిన్నప్పయ్యను పరామర్శించారు. కొండకమర్లలో రంగప్ప కుటుంబాన్ని, దిగువపల్లిలో ఇసుక దిబ్బలు పడి మృతిచెందిన లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన అధికారులు

లేపాక్షి, మే 11(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రసిద్ధి చెందిన దుర్గా వీరభద్రస్వామి ఆలయాన్ని విజయవాడ నుంచి ఏపీ టూరిజం అధికారులు ఆదివారం సందర్శించారు. ఆలయంలోని శిల్ప, చిత్రకళలు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఏడుశిరస్సుల నాగేంద్రుడు, వేలాడే స్తంభం, అర్ధంతంగా ఆగిన కల్యాణమండపం, సీతాదేవి పాదాన్ని వీక్షించారు. అనంతరం దుర్గావీరభద్రస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ధర్మవరం: శాంతిర్యాలీలో పరిటాల శ్రీరామ్, నాయకులు



మానవతా స్వచ్ఛందసంస్థ సభ్యుల శాంతి ర్యాలీ

వీర జవానుకు ఘన నివాళి

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: పాకిస్తాన్ దాడిలో వీర మరణం పొందిన జవాన్ మురళీనాయక్ ఆత్మ శాంతించాలని ఆదివారం పలు ప్రాంతాల్లో శాంతి ర్యాలీలు నిర్వహించారు. ధర్మవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాయకులు చింతలపల్లి మహేశ్‌చౌదరి, పరిశే సుధాకర్, సంధారాఘవ, పణికుమార్, పురుషోత్తంగౌడ్ పాల్గొన్నారు. అలాగే మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోనూ శాంతిర్యాలీ చేపట్టారు. ఓబుళదేవరచెరువులో ప్రెస్‌క్లబ్‌లో విలేకరులు నివాళులర్పించారు. ఎన్సీకుంటలో కాగడాలతో గ్రామస్థులు శాంతి ర్యాలీ నిర్వహించారు.



ఓడీసీ ప్రెస్‌క్లబ్‌లో వీరజవాను నివాళి



ఎన్సీకుంటలో కాగడాలతో గ్రామస్థుల శాంతిర్యాలీ

ఆలయంలో కొనసాగిన పూజలు

ధర్మవరం, మే 11(ఆంధ్రజ్యోతి): స్థానిక కేశవనగర్‌లో అయ్యప్పస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు రెండో రోజైన ఆదివారమూ కొనసాగాయి. నవగ్రహ మండపరాదనం, ప్రధాన కలశరాదనం, అగ్నిప్రతిష్ట, మహా గణపతి, నవగ్రహ, దేవత, సుబ్రహ్మణ్యం, మూలతంత్ర తదితర పూజా కార్యక్రమాలతో పాటు హోమాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు విజయ్‌కుమార్, జయప్రకాశ్, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.



అలంకరణలో స్వామి

స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు →



చెత్త సరే.. సంపద ఏదీ..?



ఓడీసీలో నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద కేంద్రం



కేంద్రంలో పడి ఉన్న మందుబాటిళ్లు

● నిరుపయోగంగా మారిన కేంద్రాలు
● అధికారుల నిర్లక్ష్యం
● నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం
● మందుబాబులకు నిలయాలుగా మారిన వైనం

ఓబుళదేవరచెరువు, మే 11(ఆంధ్రజ్యోతి) : టీడీపీ ప్రభుత్వం 2014-19 హయాంలో స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో చెత్త నుంచి సంపదను సృష్టించాలన్న ఉద్దేశంతో చెత్త సంపద కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండలంలో 14 పంచాయతీల్లో ఒక్కొక్క కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. మేజర్ పంచాయతీ కేంద్రాలైన ఓడీసీ, కొండకమర్లలో రూ. 14 లక్షలు, మిగతా వాటిల్లో రూ.10 లక్షలతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటిల్లో వర్మీకంపోస్టు యూనిట్లు నిర్మించింది. చెత్తను సేకరించి.. వర్మీకంపోస్టుగా మార్చి.. రైతులకు విక్రయిస్తుండటంతో పంచాయతీలకు ఆదాయం వచ్చేది. ఆ నిధులను గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి వినియోగించేది.

● పట్టించుకోని వైసీపీ

టీడీపీ హయాంలో ఈ చెత్త సంపద కేంద్రాలతో బాగా ఆదాయం వచ్చేది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెత్త సంపద కేంద్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను విధించడంపై పెట్టిన శ్రద్ధ సంపద సృష్టించడంలో పెట్టలేదు. దీంతో గ్రామాల్లో రూ. కోట్ల వ్యయంతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. శిథిలావస్థకు చేరుకున్నాయి.

● అధికారుల నిర్లక్ష్యం

మళ్లీ టీడీపీ అధికారంలోకి రావడంతో ఆ చెత్త సంపద కేంద్రాలకు పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు తీసుకుంది. అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల అనుకున్న ఫలితాలు రావడం లేదు. ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. ఓడీచెరువు, అల్లాపల్లి తదితర పంచాయతీల్లో చెత్తసంపద కేంద్రాల్లో చెత్త వేస్తున్నారే తప్ప వర్మీకంపోస్టు తయారు చేయడం లేదు. కొన్ని గ్రామాల్లో అసలు చెత్తనే సేకరించడం లేదు. ప్రధానంగా పారిశుధ్య కార్మికులకు నెలలు గడిచిన వేతనాలు అందడం లేదు. కొన్ని పంచాయతీల్లో మినహా మిగిలిన పంచాయతీల్లో చెత్త ఎక్కడబడితే అక్కడ వేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటింట చెత్త సేకరణ అనే కార్యక్రమం పెట్టినా.. ఆ కార్యక్రమం మండలంలో ఎక్కడా కనిపించడం లేదు.

● మందుబాబులకు నిలయాలుగా..

అధికారుల నిర్లక్ష్యం వల్ల నేటికీ కొన్ని చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగానే ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అవి మందుబాబులకు నిలయాలుగా మారాయి. కొన్ని గ్రామాలకు ఈ కేంద్రాలు దూరంగా ఉండడంతో ఇలా అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయి.

నీరుగార్చిన వైసీపీ



గత టీడీపీ ప్రభుత్వం చెత్తతో సంపద సృష్టించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. అయితే వైసీపీ ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని నీరుగార్చింది. దీంతో ప్రజాధనంతో నిర్మించిన సందప కేంద్రాలు వృథాగా మారాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చెత్త సంపదపై దృష్టి సారించి .. వాటికి పూర్వ వైభవం తెచ్చేలా చేసి.. పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించాలి.

-చికెన్ షానూ, ఓడీచెరువు

అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలి



నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకురావాలి. దీంతో చెత్తతో వర్మీ కంపోస్టును సృష్టించవచ్చు. సంపదతో పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. టీడీపీ ప్రభుత్వం గత ఆశయాన్ని నేరవేర్చాలి.

-నరేష్, కుసుమవారిపల్లి

ఆధ్యాత్మికం ..

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి



ధర్మవరం, మే 11(ఆంధ్రజ్యోతి): స్థానిక సిద్దయ్యగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వివిధ రకాల పూలు, దండలు, ఆభరణాలతో అలంకరించి.. ప్రత్యేక పూజలు చేశారు.



● తాడిమర్రి : స్వాతి నక్షత్ర పర్వదినాన్ని పురష్కరించుకుని మండలంలోని నారసింపల్లి, ఏకాపదంపల్లి గ్రామాల్లో లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్ర సందర్భంగా ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారసింపల్లిలో స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహించారు.

పుట్టకు పూజ



పుట్టకు పూజ చేస్తున్న పూజారి

నంబులపూలకుంట, మే 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో వేలసిన యల్లమ్మ తిరనాళ్లలో భాగంగా ఆదివారం పుట్ట పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయం నుంచి పసుపుకుంకుమతో పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టమట్టితో సోమవారం ఉదయం మొలకలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొలకలు వచ్చే దాన్ని బట్టి పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని ప్రజల నమ్మకమని పూజారి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

నేడు తిక్కయ్యస్వామి ఆరాధనోత్సవాలు



ధర్మవరంరూరల్, మే11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వసంతపురంలో తిక్కయ్యస్వామికి సోమవారం సమారాధన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త తరుణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆలయ పూజారి సిద్దయ్య ఆలయాన్ని శుద్ధి చేసి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారు జీవసమాధి కావడంతో ఏటా మొలకలపౌర్ణమికి సమారాధన పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోందని వారు తెలిపారు. అందులో భాగంగానే ఈ సోమవారం సమారాధన పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా రాత్రివేళల్లో వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్రను కళాకారులతో నాటికప్రదర్శన ఉంటుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

నేటి నుంచి కోటూరు గంగమ్మ ఉత్సవాలు



గాండ్లపెంట, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లమీదపల్లి పంచాయతీలోని కోటూరు గ్రామంలో కోటూరు గంగమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి అమ్మవారికి జ్యోతులు, బోనాలు సమర్పించడం, మంగళవారం ఆంజనేయస్వామి ఆలయం వద్ద బండ్ల మెరవన, సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మొలకలపౌర్ణమి సందర్భంగా మునగలవారిపల్లి చెన్నకేశవ ఆలయంలో గొడుగుల మెరవన, మంగళవారం మునవారిపల్లి గరుడాంజనేయస్వామి వద్ద బండ్ల మెరవన నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వైభవంగా ఏటి గంగమ్మ జాతర



ఏటిగంగమ్మ ఊరేగింపు

తలుపుల (కదిరి), మే 11(ఆంధ్రజ్యోతి) : తలుపుల మండల కేంద్రంలో మొలకల పౌర్ణమి సందర్భంగా ఏటి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో భక్తులు శివజ్యోతులు వెలిగించారు. సాయంత్రం బలిజపేట గ్రామస్థులు ప్రత్యేక పల్లకిలో ఏటి గంగమ్మను పురవీధుల్లో ఊరేగించి బోనాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంగమేశ్వరుడి కల్యాణోత్సవం



కొత్తచెరువు, మే 11(ఆంధ్రజ్యోతి): స్థానిక సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా పార్వతీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను శేషవాహనంపై ఏర్పాటు చేశారు. అనంతరం కల్యాణోత్సవాన్ని అర్చకులు రాజేశ్, సాయినాథ్‌శర్మ నిర్వహించారు సోమవారం సంఘమేశ్వరస్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.





తాడిమర్రి, తనకల్లులో నాటి గురువులతో పూర్వవిద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమావేశం

తాడిమర్రి, మే 11(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో సమావేశమయ్యారు. నాటి ఉపాధ్యాయులను ఊరేగింపుగా పాఠశాలకు తీసుకొచ్చారు. వారిని ఘనంగా సన్మానించారు. ఇబ్బందుల్లో ఉన్న తమ స్నేహితులకు ఆర్థిక సాయం అందించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సాయం అందించాలని నిర్ణయించుకున్నారు.

● తనకల్లు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985 - 86లో (40 సంవత్సరాల క్రితం) పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో సమావేశమయ్యారు. నాటి గురువులైన వెంకటరమణారెడ్డి, చంద్రాయుడులను ఘనంగా సన్మానించారు. మాతృదినోత్సవం సందర్భంగా తమ స్నేహితురాళ్లను సన్మానించారు.

● ముదిగుబ్బ : స్థానిక శ్రీసాయి విద్యానికేతన్ 2004-2005లో పదో తరగతి చదివిన విద్యార్థులు 20 సంవత్సరాల తరువాత అదే పాఠశాలలో ఆదివారం సమావేశమయ్యారు. నాటి ఉపాధ్యాయులైన రాజు, రాజశేఖర్, చంద్రమోహన్, వెంగమునిి, తిమ్మారెడ్డి, ప్రకాష్, మహబూబ్ భాషా, ప్రభావతి, మహబూబ్‌జాన్‌ను ఘనంగా సన్మానించారు



ముదిగుబ్బ : నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు

డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ

నంబులపూలకుంట, మే 11(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు వార్డెన్ ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెట్ పరీక్షల్లో అర్హత సాధించి, తాలూకా పరిధిలోని బీసీ, ఈబీడీ పరిధిలోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు టెట్‌లో అర్హత సాధించిన మార్కుల జాబిత, నివాసం, కుల, ఆదాయం, ఆధార్‌కార్డు, పాస్‌ఫొటో సైజ్ ఫొటోలు రెండును జతచేసి.. వెనుక బడిన తరగతుల సంక్షేమ సాధికారిత కార్యాలయంలో ఈనెల 15లోపు దరఖాస్తులు అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు సాధికారిక అధికారి నిర్మలజ్యోతి 93921 41545ను సంప్రదించాలన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ధర్మవరం, మే 11(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. 173 మందికి ఇందులో పరీక్షలు నిర్వహించగా.. 138 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు రోటరీ క్లబ్ ప్రసిడెంట్ జయసింహ తెలిపారు.

న్యూస్ బాక్స్

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఏపీ టూరిజం అధికారులు



అమ్మవారిని దర్శించుకుంటున్న టూరిజం శాఖ అధికారులు

లేపాక్షి, మే 11(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రసిద్ధి చెందిన దుర్గా వీరభద్రస్వామి ఆలయాన్ని విజయవాడ నుంచి ఏపీ టూరిజం అధికారులు ఆదివారం సందర్శించారు. ఆలయంలోని శిల్ప, చిత్రకళలు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఏడుశిరస్సుల నాగేంద్రుడు, వేలాడే స్తంభం, అర్ధంతంగా ఆగిన కళ్యాణమండపం, సీతాదేవి పాదాన్ని వీక్షించారు. అనంతరం దుర్గావీరభద్రస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులకు ఆలయ చరిత్ర వివరించి తీర్థప్రసాదాలు అందించారు. వారి వెంట డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ ఆనందకుమార్ ఉన్నారు.

గ్రామ కమిటీల ఎంపిక



నూతన గ్రామ కమిటీతో జయకుమార్, రామచంద్రప్ప

అమరాపురం, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రామ కమిటీల ఎంపిక ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, రామచంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడిగా రంగస్వామి, ప్రధాన కార్యదర్శిగా గోపి, కార్యనిర్వాహక కార్యదర్శిగా పుట్టలింగప్ప, నారాయణ, బసన్న, కార్యదర్శులుగా ముద్దరాజు, హనుమంతరాయ, తిప్పన్న, కోశాధికారిగా శివకుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, శ్రీరాములు, కెంకెర తిప్పేస్వామి, శివన్న, క్లస్టర్ ఇన్‌చార్జి కృష్ణమూర్తి, యూనిట్ ఇన్‌చార్జిలు, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, ఐటీడీపీ మండల అధ్యక్షుడు నింగేగౌడ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, దయానంద, మహాలింగప్ప, సిద్దేశ్వర రంగప్ప, గౌడప్ప పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

సోమందేపల్లి, మే 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటీయూసీ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. రమేష్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాన్ని రద్దుచేయాలన్నారు. పాతపెన్షన్ పునరుద్ధరించి ఈపీఎఫ్ అందించాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. అనేక డిమాండ్లతో 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు. నాయకులు బాలస్వామి, రాజగోపాల్, చాంద్‌బాషా, శ్రీకాంత్, గంగరాజు, సాయినగర్ చాందు, శీన పాల్గొన్నారు.

అతిసార నివారణపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు

రొళ్ల, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీజీ హట్టి గ్రామంలో అతిసార వ్యాధి నివారణపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నన్నక్క ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు సౌందర్య హాజరయ్యారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

పరిగి, మే 11(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన మెగా డీఎస్సీ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ కోసం 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బీసీ హాస్టర్ వార్డన్ చిన్నయ్యబాబు ప్రకటనలో కోరారు. దరఖాస్తుతోపాటు టీచర్ ఎలిజబులిటీ టెస్టు దరఖాస్తులు, మార్కుల జాబితా జతపరచాలన్నారు. ఇతర వివరాలకు 9392141545 నంబరును సంప్రదించాలన్నారు.

వీర జవానుకు ఘననివాళి



ర్యాలీగా వస్తున్న దృశ్యం

హిందూపురం, మే 11(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన అగ్నివీర్ మురళీనాయక్‌కి హిందూపురంలో ఆదివారం ఘనంగా నివాళి అర్పించారు. ఎంఈఓ గంగప్ప ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయంలో మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంఈఓ మాట్లాడుతూ దేశరక్షణలో ప్రాణాలు వదిలిన సైనికుడు మన జిల్లావాసి కావడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయులు అంజినమూర్తి, గోపాలనాయక్, ఆదినారాయణ, ఇలియాజ్, పరిమళ, మంజుల, ముస్తఫా, బాలనారాయణస్వామి ఉన్నారు.

రిలయన్స్ పెట్రోల్ బంకు వరకు ర్యాలీ

వీరుడా ఇక సెలవు అంటూ ఫ్లెక్సీ పట్టుకొని హిందూపురం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలోని ఆటోస్టాండ్ నుంచి రిలయన్స్ పెట్రోల్ బంకు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడి మురళీనాయక్‌కి నివాళి అర్పించారు. టీడీపీ ఎస్టీ సెల్ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ దేశం కోసం ఎస్టీ కులానికి చెందిన యువకుడు ప్రాణత్యాగం చేయడం గర్వంగా ఉందన్నారు.



అమరవీరుడికి నివాళులు అర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

పావగడ, మే 11(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీని పట్టణంలోని బళ్లారి రోడ్డులో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడిలో 26మందిని బలి తీసుకున్నందుకు ప్రతికారంగా ప్రపంచ దేశాలే ఏకమై దాడిని ఖండించిన విషయం తెలిసిందే. మనదేశ సైనికులు పాకిస్థాన్‌పై చేసిన వైమానిక దాడులను తిప్పికొట్టి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన భారత సైనిక వీరులకు జై జవాన్ నినాదాలు చేసి హర్షం వ్యక్తం చేశారు. దేశం కోసం అసువులుబాసిన భారత సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారప్ప, తాలూ అధ్యక్షుడు శివకుమార్, చిత్తప్ప, మాజీద్, ముత్తప్ప, దుర్గప్ప, రాజన్న, గోపాల, తిప్పేస్వామి, టపాకాలు పేల్చి జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

ఉచిత వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పెనుకొండ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): కళ్లితండాలో జిల్లా వైద్యాధికారి ఫైరోజబేగం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. భారత్-పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళీనాయక్ మృతదేహాన్ని డీఎంహెచ్‌ఓ సందర్శించి వారి తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం మురళీనాయక్ పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు వచ్చిన జనం కోసం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మడకశిర టౌన్, మే11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 9వ వార్డులో నివాసం ఉంటున్న రమేష్(32) అనే వ్యక్తి ఆదివారం అప్పుల బాధతాల లేక ఆత్మహత్య చేసుకొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రొద్దం గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు రమేష్ మడకశిరలో వివాహం చేసుకొని కొంతకాలంగా ఇక్కడే నివాసం ఉంటున్నాడు. బేల్దారి పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. గతంలో కొంత బంగారం తాకట్టుపెట్టి అప్పులు చేయడంతో పాటు కొంత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం భార్య రోజా అక్క ఇంటి వద్ద ఉన్న సమయంలో ఫోన్ చేసి ఇంటి దగ్గరికి రావాలని పిలువగా వచ్చే సమయానికి ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాగేష్‌బాబు వెళ్లి పరిశీలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని, రమేష్ తల్లికి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. రమేష్‌కు కుమారుడు ఉన్నాడు.

నేడు తిక్కయ్యస్వామికి సమారాధన పూజలు

ధర్మవరంరూరల్, మే11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వసంతపురంలో తిక్కయ్యస్వామికి సోమవారం సమారాధన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త తరుణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆలయ పూజారి సిద్దయ్య ఆలయాన్ని శుద్ధి చేసి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారు జీవసమాధి కావడంతో ఏటా మొలకలపౌర్ణమికి సమారాధన పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వారు తెలిపారు. అందులో భాగంగానే ఈ సోమవారం సమారాధన పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాత్రివేళల్లో వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్రను కళాకారులతో నాటికప్రదర్శన ఉంటుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

నేటి నుంచి కోటూరు గంగమ్మ ఉత్సవాలు

గాండ్లపెంట, మే11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లమీదపల్లి పంచాయతీలోని కోటూరు గ్రామంలో కోటూరు గంగమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి అమ్మవారికి జ్యోతులు, బోనాలు సమర్పించడం, మంగళవారం ఆంజనేయస్వామి ఆలయం వద్ద బండ్ల మెరవన, సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మొలకలపౌర్ణమి సందర్భంగా మునగలవారిపల్లి చెన్నకేశవ ఆలయంలో గొడుగుల మెరవన, మంగళవారం మునవారిపల్లి గరుడాంజనేయస్వామి వద్ద బండ్ల మెరవన నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కళ్లి తండాలో ఆవరించిన నిశ్శబ్దం

హిందూపురం, మే 11(ఆంధ్రజ్యోతి): దేశ సరిహద్దులో జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన మురళీనాయక్ స్వగ్రామం కళ్లితాండాలో మూడురోజులుగా రోదనలు మిన్నంటాయి. గురువారం రాత్రి వీరమరణం పొందగా శుక్రవారం ఉదయం తల్లిదండ్రులకు కుమారుడు చనిపోయాడని సమాచారం ఇచ్చారు. అప్పటి నుంచి ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు ముగిసేవరకు తండాలో సందడి నెలకొంది. మూడు రోజులుగా స్థానిక, జిల్లా, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జనంతో కిక్కిరిసిపోయింది. ఆదివారం మధ్యాహ్నం మురళీనాయక్ పార్థివదేహాన్ని ఇంటివద్ద నుంచి అంతిమయాత్రగా తీసుకెళ్లే సమయంలో ప్రభుత్వ అధికార లాంఛనంతో పటిష్టమైన పోలీస్‌బందోబస్తు మధ్య వీరజవాన్ అంత్యక్రియలు అంతిమయాత్ర సందర్భంగా జిల్లా పోలీస్‌శాఖ, మిలిటరీ సైనికబృందం బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపుగా వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. అక్కడ కార్యక్రమం ముగిశాక వేలాదిగా తరలివెళ్లిన జనం స్వగ్రామానికి పయనమై వెళ్లారు. మూడు రోజులుగా తండాలోని ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు ఒక్కొక్కరుగా ఆదివారం సాయంత్రానికి వెళ్లిపోయారు. దీంతో తండా ఆదివారం సాయంత్రానికి మూగబోయినట్లయింది.

హెచ్‌ఐవీపై అవగాహన



నాటిక రూపంలో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

పెనుకొండ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలో గాంధీసర్కిల్‌లో జిల్లా వైద్యశాఖ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా, వైద్యఆరోగ్యశాఖ ఎయిడ్స్ నివారణపై ఎంఆర్‌టీ సరోజమ్మ బృందంతో కళాజాతా నిర్వహించారు. హెచ్ఐవీ ఎలా వస్తుంది, ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని నాటిక రూపంలో ప్రజలకు వివరించారు. ఓఆర్‌డబ్ల్యూఎస్ శశికళ, ఏఎన్ఎం హరిత, బీఈఓలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా మాతృ దినోత్సవం



కేక్ కట్‌చేస్తున్న మాతృమూర్తులు, చిన్నారులు

పావగడ, మే 11(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని పావగడ పట్టణంలో అక్షయ బ్లూజే కాన్వెంట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాతృమూర్తికి సమానులు ఇంకొకరు సాటిలేరని టీచర్లు అన్నారు. తండ్రికి మించిన తనయుడు ఈ ప్రపంచంలో ఉండొచ్చేమోకానీ తల్లికి మించిన తనయుడు ఎవరూ లేరన్నారు. తమ చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి మాతృ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ

నంబులపూలకుంట, మే 11(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు వార్డెన్ ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెట్ పరీక్షల్లో అర్హత సాధించి, తాలూకా పరిధిలోని బీసీ, ఈబీడీ పరిధిలోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు టెట్‌లో అర్హత సాధించిన మార్కుల జాబిత, నివాసం, కుల, ఆదాయం, ఆధార్‌కార్డు, పాస్‌ఫొటో సైజ్ ఫొటోలు రెండును జతచేసి.. వెనుక బడిన తరగతుల సంక్షేమ సాధికారిత కార్యాలయంలో ఈనెల 15లోపు దరఖాస్తులు అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు సాధికారిక అధికారి నిర్మలజ్యోతి 93921 41545ను సంప్రదించాలన్నారు.

వైభవంగా ఏటి గంగమ్మ జాతర

తలుపుల (కదిరి), మే 11(ఆంధ్రజ్యోతి): తలుపుల మండల కేంద్రంలో మొలకల పౌర్ణమి సందర్భంగా ఏటి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో భక్తులు శివజ్యోతులు వెలిగించారు. సాయంత్రం బలిజపేట గ్రామస్థులు ప్రత్యేక పల్లకిలో ఎట్టి గంగమ్మను పురవీధుల్లో ఊరేగించి బోనాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

మడకశిర టౌన్, మే11(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, పరిష్కరించని పక్షంలో పోరాటం చేస్తామని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఉద్యమ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 3, 4, 5 తరగతుల విలీనం, జీఓ నం.177 పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ చేపట్టిందని, దీనివల్ల ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పని భారం పెంచిందన్నారు. దీంతో 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా జీఓ నం.117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా 779 హైస్కూలను అప్‌గ్రేడ్ చేయడం, 9,652 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. సోమవారం ఉదయం జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయాల వద్ద ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని దర్నా చేపడతామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు భూతన్న, ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, నాయకులు జయచంద్రారెడ్డి, మారుతిశ్రీనివాస్, డి. నరసింహప్ప, అనిల్‌కుమార్, మహాలింగప్ప, మూడ్ల గిరియప్ప, జోగప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్

ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం



స్వామివారి కల్యాణోత్సవ దృశ్యం

మడకశిర టౌన్, మే 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి అభిషేకాలు, కలశారాధన, నిత్య హోమం, బలిహరణం, శ్రీవారి ఉత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహస్వామి జయంతి



అలంకరణలో స్వామివారు

మడకశిర రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీనరసంహస్వామి జయంతి వేడుకలు ఆదివారం భక్తులు వైభవంగా జరుపుకున్నారు. భక్తరహళ్ళి, నీలకంఠాపురం నంసిహస్వామి ఆలయాల్లో ఉదయం స్వామివారికి అలంకరణచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మాడవీధుల్లో ప్రాకారోత్సవం నిర్వహించారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



ప్రాకారోత్సవంలో పాల్గొన్న రఘువీరారెడ్డి



పురవీధుల్లో ఊరేగుతున్న నరసింహుడు

పెనుకొండ: పట్టణంలోని ఊరివాకిలివద్ద వెలసిన నరసింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతి వేడుకలను శక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించారు. రాత్రికి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించారు.



పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

హిందూపురం: నింకంపల్లిలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. మహిళలు ప్రత్యేకంగా బియ్యం పిండితో చేసిన జ్యోతులను స్వామివారికి సమర్పించారు. జయంతి వేడుకల్లో మునిసిపల్ చైర్మన్ రమేష్, ఆలయ ధర్మకర్త రాయల్‌గోపాల్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



అమరాపురం, మే11(ఆంధ్రజ్యోతి): మండలంలోని హేమావతి గ్రామంలో వెలసిన హెంజేరు సిద్దేశ్వరస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ తెలిపారు. ఉదయమే సుప్రభాతసేవ, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వరస్వామి, రవిశంకర్‌స్వామి, శివకుమార్ స్వామి, గౌతం ప్రదీప్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

రంగనాథస్వామిని దర్శించుకున్న ఒక్కలిగ కన్వీనర్

రొళ్ల, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లినమడుగు పంచాయతీ కాలువపల్లి గ్రామంలో వెలసిన రంగనాథస్వామిని ఆదివారం టీడీపీ రాష్ట్ర కుంచిటి వక్కళిగ సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పెద్దలు శాలువా, పూలమాలలతో సత్కరించారు. హనుమంతరాయస్వామి ఈ సేవలో పాల్గొన్నారు. టీడీపీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.